

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 07-07-2025 | సంపుటి - 24 | సంచిక - 64 | రూ : 4 | పేజీలు: 8


# 20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు




- బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం
- ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు
- ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం
- మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరిపోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు.

తరువాయి 2లో

## తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు

- ఉన్నత విద్యామండలి ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి? వాటిలో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తంగా 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపింది. వీటిలో కన్వీనర్ కోటా (70శాతం) కింద 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేస్తూ ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. మరోవైపు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. అడ్మిషన్ల కోసం 95,654మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారని..

తరువాయి 2లో

## ప్రేగుల్లోని బ్యాక్టీరియాతో వ్యాధులకు చెక్..
## జపాన్ శాస్త్రవేత్తల కొత్త ఏఐ మోడల్

- ప్రేగుల్లోని బ్యాక్టీరియాను విశ్లేషించేందుకు జపాన్ శాస్త్రవేత్తల కొత్త ఏఐ మోడల్
- 'విబేయస్ఎంఎం' పేరుతో ప్రత్యేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపకల్పన
- క్యాన్సర్, ఊబకాయం, నిద్రలేమి వంటి వ్యాధులపై పరిశోధన
- వ్యాధులకు, బ్యాక్టీరియాకు మధ్య సంబంధాన్ని కచ్చితంగా గుర్తిస్తున్న ఏఐ
- టోక్యో విశ్వవిద్యాలయం పరిశోధకుల కీలక ముందడుగు

క్యాన్సర్, ఊబకాయం, నిద్రలేమి వంటి తీవ్రమైన వ్యాధులకు మన ప్రేగుల్లోనే పరిష్కారం దొరికే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రేగుల్లోని కోట్ల సంఖ్యలో ఉండే బ్యాక్టీరియాకు, మన ఆరోగ్యానికి మధ్య ఉన్న సంక్లిష్ట సంబంధాన్ని ఛేదించేందుకు జపాన్ శాస్త్రవేత్తలు

తరువాయి 2లో





2లో

## రేపు నెల్లూరులో
## మంత్రి లోకేశ్ పర్యటన..

- ప్రసిద్ద బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు హాజరు
- వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభించనున్న లోకేశ్
- నెల్లూరు సిటీ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం
- ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలతో బిజీబిజీగా మంత్రి

## ఇది ప్రపంచంలోనే
## అందమైన గ్రామాల్లో ఒకటి: ఆనంద్ మహీంద్రా



- కేరళలోని కడమకుడి గ్రామంపై ఆనంద్ మహీంద్రా ప్రశంసలు
- భూమిపై ఉన్న అందమైన గ్రామాల్లో ఇదొకటని కితాబు
- ఈ డిసెంబర్‌లో కడమకుడిని సందర్శించనున్నట్లు వెల్లడి
- కొచ్చి పర్యటనలో భాగంగా ఈ గ్రామానికి వెళ్లనున్నట్లు ట్వీట్
- కొచ్చి నగరానికి కేవలం అరగంట దూరంలోనే ఈ గ్రామం

2లో

## మోటార్లు ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు

2లో






## తెలుగు ప్రజలకు తొలి ఏకాదశి
## శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం

- ఎక్స్ వేదికగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నానన్న చంద్రబాబు
- సమృద్ధిగా వర్షా లు పడి, పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని అకాంక్షించిన సీఎం

ఈరోజు తొలి ఏకాదశి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

తరువాయి 2లో

# తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు

(మొదటిపేజీ తరువాయి)

76,494మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన ఓ ప్రకటనలో తెలిపారు. కన్వీనర్ కోటాలో బ్రాంచ్‌ల వారీగా అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు ఆన్ లైన్ లో పొందుపరిచారు

# ప్రేగుల్లోని బ్యాక్టీరియాతో వ్యాధులకు చెక్.. జపాన్ శాస్త్రవేత్తల కొత్త ఏఐ మోడల్

ఒక వినూత్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థను అభివృద్ధి చేశారు. టోక్యో విశ్వవిద్యాలయం పరిశోధకులు రూపొందించిన ఈ కొత్త విధానం, భవిష్యత్తులో వ్యక్తిగత వైద్య చికిత్సలకు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. మానవ శరీరంలో కణాల కన్నా ఎక్కువగా, దాదాపు 100 ట్రిలియన్ల బ్యాక్టీరియా మన ప్రేగుల్లో నివసిస్తుంది. ఏ బ్యాక్టీరియా ఏ రసాయనాలను ఉత్పత్తి చేస్తుందో, వ్యాధుల సమయంలో ఈ సంబంధాలు ఎలా మారుతాయో అర్థం చేసుకోవడం ఇప్పటికీ శాస్త్రవేత్తలకు సవాలుగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు, టోక్యో యూనివర్సిటీ పరిశోధకులు 'విబేయస్ఎంఎం' (VBayesMM) అనే ప్రత్యేక బయేసియన్ న్యూరల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించారు. ఇది భారీ డేటాను విశ్లేషించి, వ్యాధులకు కారణమయ్యే కీలక బ్యాక్టీరియాలను కచ్చితంగా గుర్తిస్తుంది. ఈ పరిశోధనలో పాలుపంచుకున్న తుంగ్ డాంగ్ మాట్లాడుతూ... "నిద్రలేమి, ఊబకాయం, క్యాన్సర్ వంటి వ్యాధులపై జరిపిన అధ్యయనాల్లో మా ఏఐ వ్యవస్థ, ప్రస్తుతం ఉన్న పద్ధతుల కన్నా మెరుగైన ఫలితాలు ఇచ్చింది. ఇది కేవలం గణాంకాలను కాకుండా, నిజమైన జీవ సంబంధాలను కనుగొన్నట్లు రుజువైంది. ఈ సాంకేతికతతో, భవిష్యత్తులో మనకు మేలు చేసే రసాయనాలను ఉత్పత్తి చేయడానికి నిర్దిష్ట బ్యాక్టీరియాను పెంచడం లేదా వ్యాధులను నయం చేయడానికి ప్రత్యేక చికిత్సలను రూపొందించడం సాధ్యమవుతుంది" అని వివరించారు. ఈ ఏఐ ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఇచ్చే సమాధానాలపై ఉన్న అనిశ్చితిని కూడా తెలియజేస్తుంది. దీనివల్ల పరిశోధకులకు ఫలితాలపై మరింత నమ్మకం కలుగుతుంది.

# రేపు నెల్లూరులో మంత్రి లోకేశ్ పర్యటన..

రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నెల్లూరు నగరంలో జరిగే ప్రసిద్ధ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొననున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఈ వేడుకకు హాజరుకానుండటంతో పార్టీ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. అధికారికంగా విడుదలైన పర్యటన వివరాల ప్రకారం, మంత్రి లోకేశ్ సోమవారం ఉదయం తన పర్యటనను ప్రారంభిస్తారు. ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చెందిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో, ఆ తర్వాత సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్య బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొని, తన పర్యటనను ముగిస్తారు.

# టెక్నాలజీతో కొత్త ముప్పు.. మీ మెదడును హ్యాక్ చేయొచ్చు!

మనిషి మెదడును హ్యాక్ చేయడం అనేది ఇప్పటివరకు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూశాం. కానీ, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఇది భవిష్యత్తులో నిజమయ్యే ప్రమాదం ఉందని న్యూరోసైన్స్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్రెయిన్‌కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీ ఈ సరికొత్త ముప్పునకు దారులు తెరుస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టెక్నాలజీతో ముప్పు ఎలా?**

ఆలోచనల ద్వారా కంప్యూటర్లు, ఇతర పరికరాలను నియంత్రించేందుకు బీసీఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. శరీరంలో అమర్చే ఇంప్లాంట్లు లేదా తలపై ధరించే సెన్సార్ల ద్వారా ఇది పనిచేస్తుంది. అయితే, ఈ సాంకేతికతే హ్యాకర్లకు ఒక ఆయుధంగా మారవచ్చని కార్నెల్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరించింది. హ్యాకర్లు మెదడు నుంచి కంప్యూటర్‌కు వెళ్లే డేటాను అడ్డగించి, మన ఆలోచనలను చదివే ప్రమాదం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాదు, మెదడుకు పంపే సిగ్నల్స్‌ను తారుమారు చేసి మన భావోద్వేగాలు, నిర్ణయాలు, ప్రవర్తనను కూడా ప్రభావితం చేయవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు, పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు వాడే డీప్ బ్రెయిన్ స్టిమ్యులేటర్లను హ్యాక్ చేసి, మెదడు పనితీరును మార్చేయగలరని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ గ్లోబల్ క్యాంపస్ నివేదిక పేర్కొంది.

**మానసిక స్వేచ్ఛకు గ్యారెంటీ ఏది?**

ఈ టెక్నాలజీ వల్ల 'న్యూరోప్రైవసీ' అనే కొత్త సమస్య తెరపైకి వచ్చింది. మన



మెదడులోని డేటా బయటకు తెలిస్తే, అనారోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత ఆలోచనలు బహిర్గతమవుతాయి. దీన్ని నిపుణులు 'కాగ్నిటివ్ లిబర్టీ' (మానసిక స్వేచ్ఛ) ఉల్లంఘనగా అభివర్ణిస్తున్నారు. ప్రతి వ్యక్తికి తమ ఆలోచనలపై పూర్తి నియంత్రణ, గోప్యత ఉండే హక్కును కల్పించాల్సిన అవసరం ఉందని టైమ్ నివేదిక నొక్కి చెప్పింది.

**పరిష్కారంగా 'న్యూరోసెక్యూరిటీ'!**

అయితే, ప్రస్తుతం విస్తృత స్థాయిలో 'మైండ్ కంట్రోల్' చేసేంత శక్తివంతమైన టెక్నాలజీ అందుబాటులో లేదని యునెస్కో కొరియర్ స్పష్టం చేసింది. అయినప్పటికీ, భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేందుకు నిపుణులు 'న్యూరోసెక్యూరిటీ' అనే కొత్త విభాగాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కంప్యూటర్లను కాపాడే సైబర్ సెక్యూరిటీ తరహాలోనే, మెదడుకు అనుసంధానించిన పరికరాలను ఎన్‌క్రిప్షన్, సురక్షిత ప్రోటోకాల్స్ ద్వారా రక్షించడమే దీని లక్ష్యం. బీసీఐ టెక్నాలజీ వైద్య రంగం నుంచి వినియోగదారుల చేతికి వస్తున్న తరుణంలో, కఠినమైన భద్రతా నియమావళి, నైతిక మార్గదర్శకాలు తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

# 20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు

(మొదటిపేజీ తరువాయి)

బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**నెట్‌వర్క్ లేని ఫోన్ల వంటివి...!**

సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (UNSC) వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. "20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం" అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. "సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల" వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.

**80 ఏళ్లుగా అప్‌డేట్ లేని వ్యవస్థలు**

ప్రతి వారం కృత్రిమ మేధ (AI) వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO), బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకులు (MDBs) వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

# ఇది ప్రపంచంలోనే అందమైన గ్రామాల్లో ఒకటి: ఆనంద్ మహీంద్రా

ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో ఎంతో చురుకుగా ఉంటారు. ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకుంటూ నెటిజన్లను ఆకట్టుకుంటారు. తాజాగా ఆయన కేరళలోని ఒక అందమైన గ్రామంపై చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. కొచ్చి నగరానికి సమీపంలో ఉన్న కడమకుడి అనే గ్రామాన్ని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. భూమి మీద ఉన్న అత్యంత సుందరమైన గ్రామాలలో కడమకుడి ఒకటిగా తరచూ జాబితాలో నిలుస్తుందని ఆనంద్ మహీంద్రా తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అంతేకాదు, ఈ గ్రామాన్ని సందర్శించాలని తాను ఎప్పటినుంచో అనుకుంటున్నానని, తన బకెట్ లిస్ట్‌లో ఇది ఉందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో ఒక వ్యాపార పర్యటన నిమిత్తం కొచ్చి వెళ్తున్నానని, ఆ నగరానికి కేవలం అరగంట ప్రయాణ దూరంలోనే కడమకుడి ఉందని, కాబట్టి ఈసారి తప్పకుండా ఆ గ్రామాన్ని సందర్శిస్తానని ఆయన వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా ట్వీట్‌తో ఈ ప్రాంతం మరోసారి వార్తల్లో నిలిచింది.

*** కడమకుడి ప్రత్యేకతలు.. చేరుకోవడం ఎలా?**

కడమకుడి అనేది కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో, కొచ్చి నగర శివార్లలో ఉన్న చిన్న చిన్న దీవుల సమూహం. ఇక్కడి ప్రశాంతమైన కాలువలు, పచ్చని వరి పొలాలు, చేపల పెంపకం, తాటి కల్లు గీత వంటి గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఎర్నాకుళం నుంచి వరపుళ వెళ్లే బస్సులో ఎక్కి ఎస్ఎన్‌డీపీ జంక్షన్ బస్ స్టాప్‌లో దిగాలి. అక్కడి నుంచి ఆటోలో కడమకుడి వెళ్లవచ్చు. లేదంటే, కొచ్చి లేదా సమీప నగరాల నుంచి నేరుగా ట్యాక్సీలో కూడా ప్రయాణించవచ్చు.

# తెలుగు ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం

(మొదటిపేజీ తరువాయి)

ఈరోజు తొలి ఏకాదశి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నాను. సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడి పంటలతో రాష్ట్రం శోభాయమానంగా విలసిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చెర్ల ఎల్లమ్మ ఆలయానికి రూ.1.05 లక్షల విరాళం

*** ఆర్థిక సహాయం అందించి భక్తిని చాటుకున్న ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ చెర్ల ఎల్లమ్మ అమ్మవారి బోనాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ముందుకొచ్చారు. రూ.1.05 లక్షల సొంత ఖర్చుతో ఆలయానికి రంగులు వేసే ప్రక్రియ చేపట్టారు. చెర్ల ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ ఆస్కాని మారుతి సాగర్, అధ్యక్షులు ముక్కర్ల లాలయ్య, ప్రధాన కార్య దర్శి కె.వెంకట్, జాయింట్ సెక్రటరీలు కోట కృష్ణారావు, పితాని శ్రీనివాస్ రావులు ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధి విషయంపై చర్చించారు. అడిగిందే తడవుగా ఆలయానికి రంగులు వేయించే నిమిత్తం రూ.1.05 లక్షలు అందించి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఏ పండుగ వచ్చిన



ఆలయాల అభివృద్ధికి కొలను శ్రీనివాస్ రెడ్డి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారన్నారు. అందులో భాగంగా చెర్ల ఎల్లమ్మ అమ్మవారి బోనాల జాతర దృష్ట్యా ఆలయాన్ని రంగు రంగులతో భక్తులను కనువిందు చేసేలా తీర్చిదిద్దనున్నారు. అనంతరం కోలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రాదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను వైభవంగా నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తోందన్నారు. నేటి తరాలకు మన సంస్కృతి గొప్ప తనాన్ని చాటాలనే ఉద్దేశ్యంతో బోనాల జాతరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో తాను ఏనాడూ రాజీపడబోమని స్పష్టం చేశారు. ఈ నెల 20న జరిగే బోనాల పండుగను అందరూ ఆనందోత్సావాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మోటార్లు ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు

*** ప్రాజెక్టు లిఫ్టులపై ఈ నెల 11న ఎస్‌సీఐడబ్ల్యూఏఎం సమావేశంలో నిర్ణయిస్తాం**

*** కన్నెపల్లి పంప్‌హౌస్‌పై హరీశ్‌ది ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర**

*** మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శ**

హైదరాబాద్: ప్రతి ఏటా జులై నెల చివర్లో లేదా ఆగస్టు 1న కల్వకుర్తి మోటార్లకు స్విచ్ ఆన్ చేసి వానాకాలం పంటలకు నీరందిస్తారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈసారి కూడా ఇదే విధానం అమలవుతుందని, రైతులు సందేహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు పదేపదే మాట్లాడటం వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర ఉందని ఆక్షేపించారు. గోబెల్స్‌కు మించి అబద్ధాలను ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటుగా మారిందన్నారు. కల్వకుర్తి లిఫ్టు ఎప్పుడు ఆన్ చేయాలో తమకు తెలుసని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. "2019లో ఆగస్టు 11న, 2020లో ఆగస్టు 31న, 2021లో ఆగస్టు 15న, 2022లో జులై 13న, 2023లో ఆగస్టు 6న కల్వకుర్తి పంపులను ఆన్ చేశారు. గతేడాది జులై 27న స్విచ్ ఆన్ చేశారు. ఈనెల 11న జరిగే స్టేట్ లెవల్ కమిటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ వాటర్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ (ఎస్‌సీఐడబ్ల్యూఏఎం) సమావేశంలో తీసుకునే నిర్ణయాల ఆధారంగా అన్ని సాగునీటి ప్రాజెక్టులు, ఆయకట్టుకు ప్రణాళిక సిద్ధమవుతుంది. రైతుల అవసరాలు, నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రాజెక్టుల్లో నీటిని ఎప్పుడు విడుదల చేయాలి. ఎంత ఆయకట్టుకు సాగునీరు అందించాలి.. ఎంత సమర్థంగా నీటిని వాడుకోవాలి అన్న అంశాలపై ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది.

*** కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరంలేదు**

కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటి విడుదలపై హరీశ్‌రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరం మాకు లేదు. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రంలోకి వదిలి ప్రజాధనాన్ని వృథా చేసిన విషయం మరిచిపోయారా? కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గర కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారం.., అక్కడి నుంచి సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలి. ఆ మూడు బ్యారేజీలు తప్పుడు సాంకేతిక పరిజ్ఞానం, ఆకృతితో గత ప్రభుత్వం నిర్మించింది.

# ఈ నెల 9వ తేదిన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*** టియుసిఐ వామపక్ష కార్మిక సంఘాల నాయకులు**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 9వ తేదిన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ వామపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. టియుసిఐ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం మీదుగా ఉషోదయ టవర్స్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా చేసే నాలుగు కోడ్ల ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమ్మెకు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం మొత్తం మద్దతుగా నిలిచి కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు . తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే బిజెపి తీసుకు వచ్చిన చట్టాలను అమలు చేయడానికి సన్నద్ధమై నిన్ననే 10గంటలు పని చేయించుకునే జీవో ని విడుదల చేసిందని యజమానులు తప్పనిసరి అనుకుంటే 12 గంటలు కూడా పని చేయించుకోవచ్చని అన్నారు. 10 నుండి 12 గంటలకు ఎంత వేతనం ఇవ్వాలో కూడా ప్రభుత్వం నిర్ణయిస్తే బాగుండేదని కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అర్థమయ్యేదని అన్నారు ఒకపక్క కాంట్రాక్టు. ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కార్మిక వర్గం పోరాడుతుంటేప్రభుత్వాలు మాత్రం ఉన్న చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేసి కార్మికులకు మాట్లాడే హక్కును కూడా కాలరాస్తున్నారని అన్నారు. . కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీఖు జరుగు సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక ప్రాంత కార్మికులు రవాణా రంగ కార్మికులు అసంఘటితరంగా కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు రాష్ట్రవ్యాప్త రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హక్కులు కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఈ దేవదానం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ మండల నాయకులు స్వామి, నరసింహారెడ్డి, సుంకి రెడ్డి మహేందర్, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ప్రవీణ్, కుత్బుల్లాపూర్ నాయకులు ఈశ్వర్ , సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు మధు, డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి భాషా, మహేందర్ జార్జ్, కే శీను కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ గోశాల అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి) : వీర హనుమాన్ గోశాల అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వీర హనుమాన్ దేవాలయం ఆవరణలో ఆదివారం గాయత్రి హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గోశాల షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరుణ, ధర్మానికి ప్రతీక గోశాల అని, గోశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కదాతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర హనుమాన్ గోషాల నిర్వహకులు మోహన్, నరేష్, మనోజ్ పటేల్, సురేష్ పటేల్, దీప్తు బాయ్, గుణవంతు భాయ్, చమరం సిరివి, మంగళం సిరివి, రామచందర్ సుతార్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, కాలే నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, బీరప్ప, బాల మల్లేష్, శ్రీకాంత్, మోహన్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : తొలి ఏకాదశి పండుగ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, అర్చకులు గంగాధర్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో ఆలయ కమిటీ సభ్యులతో పాటుగా బస్తీ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ పేర్ని. ధర్మారావు, అధ్యక్షులు ఏ.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాపోలు తిరుపతిరెడ్డి, కోశాధికారి పి శంకర్ రెడ్డి, మల్లికార్జు, వెంకటేశ్వర రెడ్డి, జె. వెంకట్ రెడ్డి, డి.తిరుపతిరెడ్డి , వనం ఆంజనేయులు , సురేందర్ రెడ్డి, కే.మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొంగుతున్న నీటి ప్రవాహాన్ని వెంటనే నిలిపివేసి సమస్యను పరిష్కరించాలి

*** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్ల పైకి పొంగుతున్న నీటి ప్రవాహాన్ని వెంటనే నిలిపివేసి సమస్యను పరిష్కరించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులకు తెలియచేసారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద మ్యాన్ హోల్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమస్యను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు ఎల్లమ్మ చెరువు ప్రక్కనుండి పదరహరు ఫీట్ల డ్రైన్ పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్ లైన్ డమేజ్ అయ్యి సమస్య ఏర్పడిందని అన్నారు. ఇప్పటికే ఇటాచి యంత్రంతో మరమ్మత్తు పనులు ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజుగౌడ్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

*** కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని ఇందుకోసం అందరూ కృషి చేయడంతో పాటు నేటి నుండి సంకల్పం తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్, సాయి అనురాగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామా గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీ లో సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిధి సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి వ్యవస్థపాక అధ్యక్షులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామ గౌడ్ విచ్చేయగా ఆయనకు నిర్వాహకులు ఫస్ట్ హెల్త్ లాబ్స్ యజమాని చంద్రశేఖర్ పుష్పగుచం ఇచ్చి సన్మానంచారు. ఈ సందర్భంగా రామ గౌడ్ గారు మాట్లాడుతు ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదాన్ని యువత నిత్యం పాటిస్తూ ఆచరణలో పెట్టడమే కాకుండా అన్ని వర్గాలకు ఆరోగ్యకరమైన సమాజం పై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తున్న ఫస్ట్ హెల్త్ లాబ్స్ యాజమాన్యానికి మరియు సేవ సమితి ముఖ్య కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

*** ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడాలి**

విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్ సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను ఈ సందర్భంగా రామా గౌడ్ వివరించారు. మాదకద్రవ్యాలు నిరోధం(సే నో టు డ్రగ్స్)పై సమాజాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరించారు.డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సాయి అనురాగ్ సేవ సమితి అధ్యక్షులు ఎండ్. షబ్బీర్ అహ్మద్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు రాజకుమార్, శ్రీధర్ గౌడ్,వీ. శ్రీనివాస్, వేణు,దుర్గ శ్రీనివాస్, హరి, అజయకుమార్, సుభాని,జితేందర్ రెడ్డి, పూజారి రాజు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు,



## సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలి

*** బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, (ప్రజా స్ఫూర్తి) : సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించామన్నారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసేదిలేదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కస్తూరి అమర్ నాథ్, ప్రధాన కార్యదర్శి జీ దామోదర్, కోశాధికారి నర్ర రాజ్, ఉపాధ్యక్షులు డి. రఘుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నర్రా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, దాసరి నరేష్, టి. అనంత రాములు, పి.రామనర్సింహా రెడ్డి, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజాంపేటలో వేంచేసి ఉన్న శ్రీ సీతారమచంద్రస్వామి వారి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాసరెడ్డి పాల్గొని స్వామి వారికి చందన అలంకారం, లక్ష తులసి అర్చన ఎంతో విశేషంగా నిర్వహించారు. అనంతరం కొలను శ్రీనివాసరెడ్డి ని ఆలయ ప్రధాన అర్చకులు బదరి నారాయణాచార్యులు, తిరుమల ఆగమ పండితుడు అయినట్టు వంటి శేష సాయి, వెంకటరమణచార్యులు వేద ఆశీర్వచనలు అందించారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



జిన్నారం (గుమ్మడిదల),ప్రజాస్ఫూర్తి 06: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్మరణ సభ నిర్వహించారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని అన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల సాధనలో ఆయన పాత్ర అపూర్వమైందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యంగా మారాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసు దేవ రెడ్డి, చంద్రారెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,జైపాల్ రెడ్డి, సాయి యాదవ్, మురళి యాదవ్,ఉపేందర్ రెడ్డి,వాసు యాదవ్, అరవింద్ రెడ్డి, దోమడుగు రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు సిఈఓ గా ఎండి అబ్దుల్లాకు శుభాకాంక్షలు



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి :తెలంగాణ రాష్ట్ర బోర్డు శాశ్వత సీఈఓ గా ఎండి అసదుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఎండి అసొదుల్లా ను కబోర్డు సీఈఓ గా నియమించడంతో న్యాయవాది డాక్టర్ మిథున్ పాలందర్ థోర్, జి. స్వరూప్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ అసదుల్లా సేవలను గుర్తుంచి ఆయనకి పదవి అప్పజెప్పినందుకు ఆనందం వ్యక్తం చేశారు. సమాజ సంక్షేమం పట్ల అంకితభావంతో వ్యవహరించి అబ్దుల్లాకు ఈ పదవి దక్కడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన పదవిని సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## మొహరం మాసాన్ని స్ఫూర్తిగా మానవతా వాదానికి పునరాంకితం కావాలి

*** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు**



మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి : మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి గుర్తుగా నిర్వహించే ఈ మొహరం మాసాన్ని స్ఫూర్తిగా మానవతా వాదానికి పునరాంకితం కావాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు అన్నారు. మొహరం పండుగ సందర్భంగా ఆదివారం ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శీను, గుండు నిరంజన్ వెంకన్న, హమీద్ భాయ్, మజార్ భాయ్, ,దశరథ రెడ్డి, ఫరూక్,నర్సింగ్ రావు, మంద భాస్కర్ , చందు, నరసింహ షకీల్, అజయ్ ప్రేమ్ శివాజీ, పిట్టల నాగరాజ్ ,పార్థు, నరేష్, శివ పాండురంగ చారి , , ధరణి,కృష్ణ, బన్నీ , జాన్వీ, సునీత పద్మ , ఇతర నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆందోల్ మైసమ్మ దేవాలయంలో.. తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

- **20వ బోనాలోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**
- **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి లక్ష్మి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. రాజగోపాల్ రెడ్డి దంపతులకు పండితులు ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు తొలి ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ 20వ బోనాలోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వెలగ సుజాత రాజశేఖర్ రెడ్డి, తాడూరి వెంకట్ రెడ్డి, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి మోహన్ బాబు, దేవాలయ ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, వెలువర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, సంగెం యాదమ్మ, పక్కీరు గణేష్‌రెడ్డి, చేపూరి మహేష్, ఈద్దుల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్, వల్లూరి శివప్రసాద్ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి గౌస్ ఖాన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల రాజు గౌడ్, దేప శ్యాంసుందర్, బుర్ర శివ, మునుకుంట్ల నరసింహ, పల్లె లింగస్వామి, చేవెళ్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో షెడ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : ఓల్డ్ కాప్రా లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సుమారు పన్నెండు లక్షల వ్యయం తో షెడ్ నిర్మాణం చేపట్టతలచిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు ఎస్ ఆర్ సి యండి తన్నీరు శ్రీహరి యాభై ఐదు వేల రూపాయలు చెక్కు అందించారు. ఆలయ ప్రాంగణంలో షెడ్ ఏర్పాటుచేయాలనే విషయాన్నీ వివరించిన వెంటనే యాభై ఐదువేల రూపాయల డొనేషన్ అందించిన తన్నీరు శ్రీహరి ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఓర్ల శ్రీధర్ రెడ్డి, జి సత్యనారాయణ, ఆలయ ప్రధానార్చకులు రవి మూర్తి శర్మ మరియు ఆలయ క్లర్క్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు



ప్రజాస్ఫూర్తి , కాప్రా :దేశంలో సామాజిక న్యాయం కోసం అమోఘంగా పోరాడిన మహానేత డా. బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని, కుషాయిగూడ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు క్యాత దినేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం కుషాయిగూడ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా క్యాత దినేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరంగా పోరాడిన మహనీయుడు జగ్జీవన్ రామ్. నేటి యువత ఆయన ఆశయాలను ఆలంబనగా తీసుకొని సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల యాదయ్య, కీసర యాదయ్య, బాలరాజ్, దయానంద్, శాంత రామ్, బి. భాస్కర్, బ్యాంక్ రాజు, ఎ. భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ట్రిబ్యునల్ ముందు సమస్యను విన్నవిస్తాం

**: చిమ్ముల గోవర్ధన్**



జిన్నారం(గండిమైసమ్మ),ప్రజాస్ఫూర్తి 06: సెంట్రల్ గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులు నల్లవల్లి గ్రామానికి రానున్నారని మనసమ్యలను వారి ముందు.ఉంచనున్నామని బీఆర్ఎస్ నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గ్రామ,మండలం మొత్తంగా గట్టి వ్యతిరేకతను చూపించాల్సిన అవసరం ఉందన్నారు. డంప్ యార్డ్ వల్ల మన మండల ప్రజలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ నాశనం, నీటి కాలుష్యం వంటి ప్రమాదాలను అధికారులు గమనించేలా మన సమిష్టి శక్తిని ప్రదర్శించాలన్నారు.మండల జేఏసీ నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.



## సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి

- **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి) : సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడ, కృష్ణ మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పది రోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోన్ లో అధికారులతో మాట్లాడుతూ కాలనీలో నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలనీ సంక్షేమ సంఘాలలో యువతరం భాగస్వామ్యం అవసరమన్నారు. కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల నాయకులు పాటుపడాలన్నారు. గత 12ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడిగేసే ప్రసక్తే లేదని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ, సంయుక్త కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి జి. నందీష్ కుమార్, ముఖ్య సలహాదారులు నాగరాజు, అనిల్, వంశీ, చంద్రపాల్, రాహుల్ రెడ్డి, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు గా లయన్ బిర్రు ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ 320 బి నూతన అధ్యక్షులుగా లయన్ బిర్రు ఆంజనేయులు పదవి బాధ్యతలు చేపట్టారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ భవనంలో ఆదివారం నిర్వహించిన ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో అధ్యక్షులుగా లయన్ బిర్రు ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శిగా జనార్దన్, దయాకర్, కోశాధికారిగా ఫ్రాన్సిస్ , ఉపాధ్యక్షులుగా రవికుమార్, రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా ప్రభు కుమార్ గౌడ్ లతోపాటు పలువురు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం వీరిచే జిఈటి కో అర్డినేటర్ లయన్ ఎస్ ఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ అన్ని లయన్స్ క్లబ్ ల కంటే వినూత్నంగా సేవా కార్యక్రమాలను చేపడతామని స్పష్టం చేశారు. మెంబర్షిప్ ను కూడా అత్యధికంగా చేపట్టి గతంలో ఉన్న స్థానాన్ని తిరిగి పొందుతామన్నారు. 320 బి లో సికింద్రాబాద్ నార్త్ విభాగాన్ని మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కీనోడ్ స్పీకర్ గా దీపక్ భట్టాచార్య, ఫాస్ట్ గవర్నర్ విద్యాసాగర్ రావు, చార్టర్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ శెట్టి, జెడ్ సి అంజాద్ పాషా, ప్రోగ్రాం చైర్మన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మోహన్, కృష్ణ, మాజీ అధ్యక్షులు సిద్ధారెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన కృష్ణ నగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం

ప్రజాస్ఫూర్తి, కాప్రా: సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ కృష్ణ నగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు.కాలనీ సమస్యలు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా చేస్తా అని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ యుగెందేర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్రమ్ కుమార్, జై కుమార్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అంబీర్ చెరువు..

- **చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను ఎత్తుకెళ్లిన దొంగలు**
- **కానరాని సీసీ కెమెరాలు**
- **సాయంత్రం 6 దాటితే చాలు అక్కడ మందుబాబులు చిందులేస్తారు.**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు ఇక్కడ తిష్ట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సెక్యూరిటీ లేకపోవడతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిస అయిన యువత చెడి పోతున్న తరుణంలో అంబీర్ చెరువు చుట్టూ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. చెరువుగట్టు పై ప్రతిరోజు యువకులు బర్త్డే పార్టీలు హంగామా జరుగుతూ ఉంటుంది. ప్రతిరోజు రాత్రి మందుబాబులు చిందులేస్తున్నారు. నిత్యం అక్కడ దర్శనమిచ్చే మందు బాటిళ్లు ,బీరు సీసాలు ఇందుకు నిదర్శనం. మద్యం సేవించడం తోపాటు బీరు బాటిళ్లను, మద్యం బాటిళ్లను మద్యం బాబులు పగలగొడుతున్నారు.మరికొందరు జంటలుగా వచ్చి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు.

- **చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ఎత్తుకెళ్లిన దొంగలు**

అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఇలాగా వదిలేస్తే అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను మొత్తం దొంగల పాలు అవుతుందని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## జర్నలిస్టుల కోసం మంత్రిని కలిసిన ఇమంది ఉదయ్...

- **ఇందిరమ్మ ఇళ్ళు తెల్ల రేషన్ కార్డులు మంజూరుకై విజ్ఞప్తి.**
- **హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి..**



భద్రాద్రి కొత్తగూడెం, (ప్రజాస్ఫూర్తి) : భద్రాద్రి కొత్తగూడెం లోని జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు , తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని టియూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్ లో ఆదివారం జరిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు , తెల్ల రేషన్ కార్డులు మొదలైన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుణ సురేష్, ఈశ్వర్, నరసింహారావు, శివ, సుధాకర్, సైదులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తొలిఏకాదశి రోజున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించడం శుభపరిణామం

**: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను , ఎస్ ఆర్ టి , మాయాబజార్ నిర్వాసితులకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్లు ఇండ్ల స్థలాల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు, రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు.ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నామన్నారు. ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుందన్నారు. భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం, వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుందన్నారు.

## క్వింటాల్ బియ్యం అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారం గ్రామం 2వ వార్డుకు చెందిన జంపాల యాదయ్య ఇటీవల మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్ యాదయ్య కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. యాదయ్య కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, ఉపాధ్యక్షుడు కొండపురం గణేష్, మాజీ సర్పంచ్ ఊదరి నరసింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కొమ్ము లక్ష్మయ్య, జంపాల ముత్యాలు, వెంకట్ రెడ్డి, సుర్వి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ



యాదగిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ నియామకం అయ్యారు. నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవర్ రెడ్డి మంగ సత్యనారాయణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగ సత్యనారాయణకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు...

## వేద పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ



యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయనున్న వేద పాఠశాల ప్రాకారాల నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ నిర్వహించారు..అనంతరం వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా టెంపుల్ సిటీ వేద పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంత్రి పొంగులేటి

రాష్ట్ర ప్రజలకు మరో గుడ్ న్యూస్. రాష్ట్రంలోని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ళుఅందజేస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కొత్తగూడెంలో నేడు జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామని వెల్లడించారు. ఇప్పటికే 2.50 లక్షల ఇళ్ళ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైనప్పటికీ ఇళ్ళు మంజూరు కాని వాళ్ళు బాధ పడవద్దని సూచించారు. రోబోయే రోజుల్లో మిగతా లబ్ధిదారులకు కూడా విడతల వారిగా ఇళ్ళు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## ఐటీ కారిడార్‌లో వైభవంగా ఐటీ బోనాలు 2025

- **13వ సంవత్సరం ఘనంగా – టాప్ ఐటీ సంస్థల నుండి 21 బోనాలు, ఔ**
- **వేలాది ఐటీ ప్రొఫెషనల్స్ పాల్గొనడం విశేషం**



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : హైదరాబాద్ ఐటీ కారిడార్ లో తెలంగాణ ఆత్మ స్పందించింది. తెలంగాణ సమాచారం సాంకేతిక సంఘం (టీటా) ఆధ్వర్యంలో, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించిన 13వ ఐటీ బోనాల ఉత్సవం ఆదివారం భారీ జనసంద్రంగా మారింది. ఐటీ ఉద్యోగులు, జానపద కళాకారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఈ ఉత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పుణ్యదినాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని టీటా గ్లోబల్ అధ్యక్షుడు సందీప్ కుమార్ మక్తాల కుటుంబంతో కలిసి పూజాదికారుల సమక్షంలో పెద్దమ్మ తల్లికి చీర, వడి బియ్యం సమర్పించి ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ ప్రపంచ ఐటీ రాజధానిగా ఎదగాలని వారు ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ విధంగా ఆధ్యాత్మికతకు, ఆధునికతకు మధ్య గొప్ప భావోద్వేగానికి ఆవిష్కరణగా ఈ ఉత్సవం నిలిచింది.ఊరేగింపు శిల్పకళా వేదిక వద్ద ప్రారంభమై, గూగుల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చిన్న పెద్దమ్మ ఆలయంలో ముగిసింది. ఐబీఎం, మైక్రోసాఫ్ట్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ తదితర ప్రఖ్యాత ఐటీ సంస్థల నుండి వెయ్యికి పైగా ఉద్యోగులు, 21 బోనాలు శ్రద్ధాభక్తులతో పాల్గొన్నారు.పోతురాజులు ఊపిరి పీల్చకుండా డప్పుల నాదానికి తాళం వేసి నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. ఒగ్గు డోలు, సివసత్తులు, గుస్సాడి వంటి జానపద కళాకారులు ఆ ప్రాంతాన్ని సంప్రదాయ భక్తిరసంలో ముంచెత్తారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై ఉత్సవాన్ని మరింత వైభవంగా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, ఉప సభాపతి బండ ప్రకాష్, కార్పొరేటర్ హేమ సమల, సామాజిక సేవకులు చికోటి ప్రవీణ్, డాక్టర్ జ్యోతి రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సందీప్ మక్తాల మాట్లాడుతూ, "ఇది కేవలం పండుగ మాత్రమే కాదు... ఇది మన భూమికి, భక్తికి, సంస్కృతికి ఇచ్చే మన కృతజ్ఞతా గీతం. 13 ఏళ్లుగా మనం చెప్పుకుంటూ వస్తున్న సంగతి - టెక్నాలజీ ఎంత ముందుకెళ్లినా, సంస్కృతి మన శ్వాసలో ఉండాలి," అని భావోద్వేగంతో అన్నారు.ఇటీవలి కాలంలో తరం మారుతున్నప్పటికీ, సమాజంలోని సాంకేతిక వర్గాలు తమ మూలాల వైపు తిరిగి చూడాల్సిన అవసరం ఎంత ఉందో ఈ ఉత్సవం బలంగా చెబుతోంది. డప్పుల శబ్దం, జానపద నృత్యాలు, భక్తి నినాదాలతో ఐటీ కారిడార్ ఒక సంప్రదాయ నృత్యరంగంగా మారిపోయింది.



## పీర్జాదిగూడ.. పెద్ద చెరువును పరిశీలించిన మాజీ మేయర్

పీర్జాదిగూడ, (ప్రజాస్ఫూర్తి ) : పీర్జాదిగూడ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి, కార్పొరేషన్ పరిధిలోని ప్రజల అవసరాలకు తగిన విధంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం పీర్జాదిగూడ లోని పెద్ద చెరువును ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో స్వయంగా తెలుసుకునేందుకు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఇతర నాయకులు కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం, ఆహ్లాదభరితమైన పర్యావరణం అక్కడ కనిపించేదన్నారు. పీర్జాదిగూడ పెద్ద చెరువు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ.14.5 కోట్ల భారీ నిధులతో పీర్జాదిగూడ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి, కార్పొరేషన్ పరిధిలోని ప్రజల అవసరాలకు తగిన విధంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దుర్వాసన, దోమల పెరిగిన ఉధృతి,గుర్రపు డెక్క వల్ల కలుగుతున్న అసౌకర్యం,డ్రైనేజీ నీరు చెరువులో కలవడాన్ని నిరోధించే చర్యలు,పారిశుధ్య నిర్వహణ లోపాలు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లేఏరియా వంటి వసతుల ఏర్పాటు అవసరం ఉందని ప్రజల నుండి తెలుసుకోవడం జరిగింది. ఇవన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకునేలా కమీషనర్ త్రిలేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్, కిరణ్ నాయక్,శంకర్ రావు, వెంకట్ , పింగళి జోగిరెడ్డి, ప్రవీణ్, పాశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం.. సీఎం రిలీఫ్ ఫండ్...



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: నిరుపేదలకు వరం.. సీఎం రిలీఫ్ ఫండ్ అని మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ లు అన్నారు. చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన దుసరి లింగస్వామికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. లింగస్వామి ఇటీవల అనారోగ్యానికి గురై, చికిత్స పొందాడు. నిరుపేద కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చేవెళ్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కుర్నాల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, ఆకుల అశోక్, బాతరాజు రాజీవ్, మండల కాంగ్రెస్ నాయకులు బొడిగె ఆనంద్, గంగాపురం నరహరి, గోధ వెంకటేష్, తూర్పింటి ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పరి సాయి కుమార్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు రాచకొండ నర్సింహ్మా, చేవెళ్లి మహేష్, చొప్పరి శ్రీనివాస్, వనం రాజు, తూర్పింటి కిష్టయ్య, దుసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన చర్లపల్లి ఇండస్ట్రియల్ నూతన కార్యవర్గం



ప్రజాస్ఫూర్తి , కాప్రా : చర్లపల్లి ఇండస్ట్రియల్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన కె. గోవింద్ రెడ్డి మరియు చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన డి . శ్రీనివాస్ రెడ్డి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. నూతన కార్యవర్గం కు అన్ని రకాలుగా సహాయాన్ని అందిస్తానని బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు.చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం రెడ్డి, హరీష్ రెడ్డి, రవి, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్ లో ఘనంగా మృత్యుంజయ హోమం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : డా. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో జరిగిన హోమం , సీనియర్ సిటిజన్ ఆఫీస్ ప్రారంభం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీఇచ్చారు. భవాని నగర్ లో నెలకొన్న సమస్యలు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి గ అధ్యక్షుడు శేఖర్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాములు కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి మండల కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి మండల కుమ్మరి సంఘం కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ , సభ్యులు గుమ్మడి రమేష్, చిన్నగారి కృష్ణ, ఆధ్వర్యంలో నూతన మండల కన్వీనర్ సిలివేరు నరసింహ, కోకన్వీనర్ ఎదునూరి నరేష్ , కొయ్యడ లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు భువనగిరి మండల కమిటీ సభ్యులుగా సిలివేరు చిన్న నరసింహ, దొమ్మాటి శ్రీశైలం, తాడూరి సత్యం, సిలివేరు అశోక్ దొమ్మాటి మహేష్, తాడూరి పాండు, తాడూరి మల్లేష్, నానంచెర్ల వెంకటేష్, నానంచెర్ల బాలలింగం, నానంచెర్ల వెంకటేష్ కుమ్మరి కులాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ప్రమాణం చేసినారు. ఈ కార్యక్రమంలో చిన్నగారి బలరాం, తాడూరి ఆంజనేయులు, తాడూరి గణేష్, తాడూరి రాజ్ కుమార్, గుమ్మడెల్లి భాస్కర్, తాడూరి సత్యనారాయణ, గంగదారి జంగయ్య, తాడూరు బాల శంకర్, తాడూరి మధు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి: కేటీఆర్ డిమాండ్

* తెలంగాణలో తీవ్రమైన యూరియా కొరత
* కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
* బ్లాక్ మార్కెట్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్
* యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపణ
* కేంద్రం నుంచే సరఫరాలో లోటు జరిగిందంటున్న రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాశమైలారం పేలుడు ఘటన.. 41కి చేరిన మృతుల సంఖ్య

* పాశమైలారం సిగాచీ పేలుడు ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య
* ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ రోజు మరొకరు మృతి
* మృతుల సంఖ్య 41కి చేరినట్లు అధికారుల వెల్లడి
* ఇప్పటి వరకు లభ్యం కాని 9 మంది ఆచూకీ
* కొనసాగుతున్న శిథిలాల తొలగింపు పనులు

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిణామం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే..



ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే వ్యక్తి ఆదివారం మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగింది. మరోవైపు, శిథిలాల కింద లభించిన మరో మృతదేహం వివరాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన మరో తొమ్మిది మంది ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగించే పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. తమ వారి జాడ తెలియకపోవడంతో కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి.

## ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు: భట్టి విక్రమార్క

* ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
* ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
* ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
* పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ
* మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల



మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిరుపతి, కాచిగూడ రూట్లలో 48 స్పెషల్ ట్రైన్స్ : దక్షిణ మధ్య రైల్వే

* ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 48 ప్రత్యేక రైళ్లు
* జులై 9 నుంచి సెప్టెంబర్ 25 వరకు సర్వీసులు
* తిరుపతి, కాచిగూడ, నరసాపూర్ మార్గాల్లో రైళ్లు
* అందుబాటులో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం

ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పలు ముఖ్యమైన మార్గాల్లో మొత్తం 48 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. జులై 9 నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక రైళ్ల వివరాలను పరిశీలిస్తే... తిరుపతి హిసార్ మధ్య 12 సర్వీసులను నడపనున్నారు.



ఈ రైళ్లు ప్రతి బుధ, ఆదివారాల్లో అందుబాటులో ఉంటాయి. అదే విధంగా, కాచిగూడతిరుపతి మధ్య 8 రైళ్లు ప్రతి గురు, శుక్రవారాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఇక నరసాపూర్‌తిరువణ్ణామలై మార్గంలో అత్యధికంగా 16 ప్రత్యేక రైళ్లను బుధ, గురువారాల్లో నడపనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఈ ప్రత్యేక రైళ్లన్నింటిలో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైళ్ల రాకపోకల సమయాలు, ఇతర పూర్తి వివరాల కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

## అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటు : ఉత్తమ్

హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు బాగుంటే భారత రాష్ట్ర సమితి నేతలు ఓర్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. ''కుంగిన బ్యారేజీల్లో నీళ్లు ఎత్తిపోయాలా? అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్‌రావుకు అలవాటు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు'' అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.



కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్‌రావు ఆదివారం మధ్యాహ్నం విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్తమ్ స్పందించారు.

## యూరియా విక్రయంపై వెనక్కి తగ్గిన ఫెర్టిలైజర్ డీలర్లు

సూర్యాపేట: యూరియా విక్రయంపై ఫెర్టిలైజర్ డీలర్లు వెనక్కి తగ్గారు. యూరియా విక్రయించవద్దనే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామని, అమ్మకాలు కొనసాగిస్తామని డీలర్లు హామీ ఇచ్చారు. కోదాడలో వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్ డీలర్లు మీడియాతో మాట్లాడారు. రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి




తెచ్చే ఉద్దేశం తమకు లేదని డీలర్లు చెప్పారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్సిటీలో చెట్ల తొలగింపు.. స్పష్టత ఇచ్చిన వీసీ జానయ్య

హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగే వనమహోత్సవం కార్యక్రమంపై కొందరు సోషల్‌మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య అన్నారు. యూనివర్సిటీలోని 150 ఎకరాల్లో హెచ్‌ఎండీఏ సహకారంతో పచ్చదనాన్ని పెంచే విధంగా మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే సుబాబుల్, యూకలిప్టస్ వంటి చెట్లను తొలగించి వాటి స్థానంలో పర్యావరణహితమైన మొక్కలను నాటే కార్యక్రమాన్ని హెచ్‌ఎండీఏ చేపట్టిందని చెప్పారు. ఆ చెట్లను తొలగిస్తుండటం, అక్కడ జేసీబీలు, ఇతర వాహనాలు ఉండటంతో విద్యార్థులు గందరగోళానికి గురయ్యారన్నారు. కొన్ని వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో అవాస్తవాలు ప్రచారమయ్యాయని తెలిపారు. ''గత 15 ఏళ్లుగా యూనివర్సిటీలోని




బొటానికల్‌గార్డెన్ నిరాదరణకు గురైంది. ఈ ప్రాంతంలో వాతావరణానికి కీడు చేసే సుబాబుల్, యూకలిప్టస్ చెట్లున్నాయి. దీంతో బొటానికల్ గార్డెన్ ప్రాంతాన్ని మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగే వనమహోత్సవం కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మా యూనివర్సిటీ వేదికగా ప్రారంభిస్తారని శనివారమే సమాచారం అందింది. దీంతో అప్పటికప్పుడు ఉన్న చెట్లను తొలగించే పని చేపట్టాం. తక్కువ సమయం ఉన్నందున విద్యార్థులకు సమాచారం, స్పష్టత ఇవ్వలేకపోయాం''అని వీసీ జానయ్య వివరించారు.

## వరంగల్ భద్రకాళి ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు.. పోటెత్తిన భక్తులు



వరంగల్: ఓరుగల్లు వాసుల ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చిన భక్తులు.. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

## అల్వాల్ పార్కులో కబ్జాలను తొలగించిన హైడ్రా.. కాలనీవాసుల హర్షం

సికింద్రాబాద్: అల్వాల్‌లోని రెడ్డి ఎంక్లేవ్‌లో ఉన్న పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు కబ్జా నుంచి కాపాడారు. ఉద్యానవన స్థలం కబ్జాకు గురైందని కాలనీవాసులు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి పార్కులోని కబ్జాల తొలగింపునకు చర్యలు చేపట్టారు. గత 25 సంవత్సరాలుగా పార్కు స్థలం కోసం తాము పోరాటం చేస్తున్నప్పటికీ సమస్య అలాగే ఉందని, హైడ్రా రంగంలోకి దిగిన వెంటనే తమకు సత్వర న్యాయం జరిగిందని కాలనీవాసులు పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన 2,600 గజాల స్థలంపై విచారణ చేసి ఉద్యానవన స్థలంగా



అధికారులు నిర్ధరించారని, కబ్జాలు తొలగించి రక్షణగా ఫెన్సింగ్ వేసినట్లు తెలిపారు. పార్కులో కబ్జాలను తొలగించిన హైడ్రా అధికారులకు కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### రాకెట్ వేగంతో దూసుకుపోతున్న

# రాగి ధరలు

### ఉన్నట్టుండి ఆల్ టైమ్ రికార్డు..



**న్యూఢిల్లీ:** సింగపూర్, లండన్ మెటల్ మార్కెట్‌లతో పాటు షాంఘై ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ కాపర్ ధరలు ఆల్-టైమ్ హైని నమోదు చేశాయి. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో మూడు నెలల కాపర్ మెట్రిక్ టన్ను ధర 10,005 డాలర్లకు చేరింది. ఇది మార్చి తర్వాత అత్యధిక స్థాయి కావడం గమనార్హం. అలాగే, అమెరికా కామెక్స్ కాపర్ ఫ్యూచర్స్ ధర 2% పెరిగి, పౌండ్‌కు 5.199 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. మార్చి చివరి నుండి ఈ ధరల పెరుగుదల కొనసాగుతోంది.

అంతర్జాతీయ మార్కెట్లో రాగి (కాపర్) ధరలు రికార్డు స్థాయికి చేరాయి. సరఫరాలో తీవ్ర కొరత, అమెరికా దిగుమతి సుంకాల భయాలు ఈ అనూహ్య పెరుగుదలకు ప్రధాన కారణాలని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ పరిణామం పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

#### ధరల పెరుగుదలకు కారణాలు..

కాపర్ ధరలు ఇంత వేగంగా పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. సరఫరా కొరత: ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో కాపర్ సరఫరా గణనీయంగా తగ్గింది.

అమెరికా సుంకాల భయం: అమెరికా తన కీలక వాణిజ్య భాగస్వాములతో చర్చల్లో నిమగ్నమై ఉంది. రాగి దిగుమతులపై సుంకాలు విధించే అవకాశం ఉందనే భయాలు వ్యాపారుల్లో నెలకొన్నాయి. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ, అమెరికాకు కాపర్‌ను పంపడానికి వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారని షాంఘై విశ్లేషకులు చెబుతున్నారు.

#### గిడ్డంగుల్లో నిల్వలు పడిపోవడమే అసలు సమస్య!

రెండు రోజులుగా స్వల్ప రికవరీ కనిపించినప్పటికీ, నమోదిత గిడ్డంగులలో మొత్తం కాపర్ నిల్వలు ఆగస్టు 2023 తర్వాత కనిష్ట స్థాయికి పడిపోయాయి. గత ఫిబ్రవరి మధ్యకాలం నుండి అందుబాటులో ఉన్న కాపర్ నిల్వలు ఏకంగా 76% తగ్గాయి. రాగి దిగుమతులు, కొత్త సుంకాలపై జరుగుతున్న విచారణల నేపథ్యంలో అమెరికాకు సరుకులు వేగంగా తరలిపోవడమే ఈ కొరతకు ప్రధాన కారణం.

# వెండితో దండిగా లాభాలు

### దీర్ఘకాలిక పెట్టుబడితో సాధ్యం



**న్యూఢిల్లీ:** భారతీయ సాంప్రదాయంలో బంగారంతో పాటు వెండికి కూడా సమప్రాధాన్యత ఉంటుంది. ఇటీవల కాలంలో చాలా మంది పూజాసామగ్రిని వెండితో తయారు చేయించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం వెండి ధరలు కూడా ఆశాజనకంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వెండితో దండిగా లాభాలు పొందాలంటే దీర్ఘకాలిక వ్యూహమే బెటర్ అని నిపుణులు చెబుతున్నారు.

ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం లేదా ఆర్థిక అనిశ్చితి కాలంలో సంపదను కాపాడుకోవడానికి వెండిని చాలా కాలంగా నమ్మదగిన మార్గంగా పెట్టుబడిదారులు పరిగణిస్తున్నారు. పరిమిత లభ్యతతో స్పష్టమైన ఆస్తిగా వెండి విలువ స్థితిస్థాపకంగా ఉంటుంది. చాలా మంది పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోలను వైవిధ్యపరచడానికి కరెన్సీ తరుగుదల నుంచి రక్షణతో పాటు ఆర్థిక భద్రత కోసం వెండిలో పెట్టుబడికి మొగ్గు చూపుతారు. అయితే వెండిలో కొత్త పెట్టుబడి పెట్టే వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వెండిని దీర్ఘకాలిక పెట్టుబడి సాధనంగా పరగణించాలని సూచిస్తున్నారు. ఇలా చేస్తేనే అనుకున్నంత మేర లాభాలను పొందవచ్చని స్పష్టం చేస్తున్నారు.

**భౌతిక వెండి:** మీరు వెండిని నాణేలు, కడ్డీలు లేదా ఆభరణాల రూపంలో కొనుగోలు చేయవచ్చు. వెండి నాణేలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. అలాగే వాటిని సులభంగా నిల్వ చేయవచ్చు లేదా అమ్మవచ్చు. వెండి కడ్డీలు వివిధ పరిమాణాలలో వస్తాయి. అలాగే గ్రాముకు మంచి విలువను అందిస్తాయి. మీరు చాలా సంవత్సరాలు వెండిని ఉంచుకోవాలని ప్లాన్ చేస్తే దీనిని సురక్షితమైన లాకర్ లేదా బ్యాంకు ఖజానాలో నిల్వ చేయడం మంచిది.

**సిల్వర్ ఈటీఎఫ్‌లు:** సిల్వర్ ఈటీఎఫ్‌లు భౌతికంగా రూపంలో కాకుండా వెండిలో పెట్టుబడి పెట్టడానికి మిమ్మల్ని అనుమతిస్తాయి. ఈ నిధులు వెండి మార్కెట్ ధరను ట్రాక్ చేస్తాయి. అలాగే సాధారణ షేర్ల వలె స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వర్తకం చేస్తారు. భారతదేశంలో అనేక మ్యూచువల్ ఫండ్ సంస్థలు సిల్వర్ ఈటీఎఫ్‌లను అందిస్తున్నాయి. దీని వల్ల రిటైల్ పెట్టుబడిదారులు చిన్న మొత్తాలతో ప్రారంభించడం సులభం అవుతుంది.

**డిజిటల్ సిల్వర్:** డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో మీరు ఇప్పుడు వెండిని ఆన్‌లైన్‌లో తక్కువ పరిమాణంలో (1 గ్రాము కూడా) కొనుగోలు చేయవచ్చు. మీ వెండిని విక్రేత సురక్షితంగా నిల్వ చేస్తారు. అలాగే మీరు దానిని తర్వాత విక్రయించడానికి ఎంచుకోవచ్చు లేదా భౌతిక డెలివరీని అభ్యర్థించవచ్చు. కాగిత రహిత పెట్టుబడిని ఇష్టపడే వారికి ఇది అనుకూలమైనదిగా ఉంటుంది.

**వెండి మైనింగ్ స్టాక్స్:** వెండిని తవ్వే కంపెనీలలో పెట్టుబడి పెట్టడం వల్ల అధిక రాబడి లభిస్తుంది. కానీ వీటిల్లో పెట్టుబి ఎక్కువ రిస్క్ ఉంటుంది. ఈ స్టాక్స్ వెండి ధరల ద్వారా మాత్రమే కాకుండా కంపెనీ పనితీరు, మార్కెట్ ట్రెండ్‌లు, కార్యాచరణ సమస్యల ద్వారా కూడా ప్రభావితమవుతాయి.

**సిల్వర్ ఫ్యూచర్స్:** అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులకు సిల్వర్ ఫ్యూచర్స్ మరో మంచి ఎంపిక. ఇవి తర్వాత తేదీల్లో స్థిర ధరకు వెండిని కొనడానికి లేదా విక్రయించడానికి ఒప్పందాలతో వస్తాయి. అయితే వాటికి లోతైన మార్కెట్ అవగాహన అవసరం. అలాగే అధిక స్థాయి రిస్క్ ఉంటుందనే విషయాన్ని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఇంగ్లండ్ కంచుకోటలో

# జయకేతనం

### కొత్త శకానికి నాంది పలికిన గిల్ సేన..!
### ఎడ్జ్‌బాస్టన్‌లో 58 ఏళ్ల నిరీక్షణకు తెర..
### ఇంగ్లండ్‌పై భారత్ చారిత్రక విజయం!
### ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో భారత్ ఘన విజయం
### 336 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన టీమిండియా
### ఎడ్జ్‌బాస్టన్ గడ్డపై 58 ఏళ్ల తర్వాత తొలి టెస్టు గెలుపు
### రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలతో కదం తొక్కిన కెప్టెన్ గిల్
### రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లతో చెలరేగిన పేసర్ ఆకాశ్ దీప్



**బర్మింగ్‌హామ్:** పేసర్ ఆకాశ్ దీప్ నిప్పులు చెరిగే బంతులతో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి 58 ఏళ్ల నిరీక్షణకు ఘనంగా తెరదించింది. ఈ మైదానంలో టెస్టు గెలవలేదన్న అపప్రదను టీమిండియా చెరిపేసుకుంది. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్‌కు ఇదే మొట్టమొదటి విజయం కావడం విశేషం. గత 58 ఏళ్లుగా ఈ గడ్డపై గెలుపు కోసం ఎదురుచూస్తున్న నిరీక్షణకు ఈ విజయంతో తెరపడింది. ఈ సిరీస్‌లో తొలి టెస్టులో ఓటమి పాలైన భారత్, ఈ గెలుపుతో బలంగా పుంజుకుంది.

608 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లండ్, భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. ముఖ్యంగా యువ పేసర్ ఆకాశ్ దీప్ నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లీష్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తమ్మీద ఆకాశ్ దీప్ ఈ మ్యాచ్ లో 10 వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్ తొలి ఇన్నింగ్స్ లో 4 వికెట్లు తీయడం తెలిసిందే. ఇంగ్లండ్ జట్టులో వికెట్ కీపర్ జేమీ స్మిత్ (88) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఆ జట్టు 68.1 ఓవర్లలో 271 పరుగులకే ఆలౌట్ అయింది.

ఈ మ్యాచ్ ఆద్యంతం భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269) డబుల్ సెంచరీతో పాటు రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87) రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ (158), జేమీ స్మిత్ (184) శతకాలతో పోరాడినప్పటికీ, మహ్మద్ సిరాజ్ (6/70) విజృంభణతో 407 పరుగులకు పరిమితమైంది.

తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగుల ఆధిక్యం సాధించిన భారత్, రెండో ఇన్నింగ్స్‌ను 427/6 వద్ద డిక్లేర్ చేసింది. ఈ ఇన్నింగ్స్‌లోనూ కెప్టెన్ గిల్ (161) అద్భుత శతకంతో కదం తొక్కగా, పంత్ (65), జడేజా (69॥) రాణించారు. బౌలింగ్‌లో ఆకాశ్ దీప్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు, సిరాజ్ 7 వికెట్లతో సత్తా చాటారు.

తొలి టెస్టు ఓటమి తర్వాత, కీలక బౌలర్ బుమ్రా లేకుండానే ఇంతటి చారిత్రక విజయం సాధించడం గిల్ సేన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇక కెప్టెన్ గా గిల్ కు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఇరు జట్ల మధ్య మూడో టెస్టు జులై 10 నుంచి లండన్ లోని ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జరగనుంది.

## ఒలింపిక్స్ ఆతిథ్యంపై అనిశ్చితి..

### వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ హక్కులకు సిద్ధమవుతున్న భారత్



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ హక్కుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న భారత్ మరో మెగా టోర్నీ నిర్వహణ దిశగా పావులు కదుపుతోంది. 2036 విశ్వక్రీడల హక్కుల కోసం ప్రయత్నిస్తూనే.. మరోవైపు ప్రతిష్టాత్మక వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్యానికి ఇండియా సిద్ధమవుతోంది. రెండేళ్లకోసారి జరిగే ఈ మెగా క్రీడా పండుగకు హోస్ట్‌గా ఉండాలనే ఉద్దేశంతో 2029, 2031 ఎడిషన్లకు బిడ్డింగ్ వేయనుంది భారత్. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో లో ఆతిథ్యమిచ్చే దేశాల పేర్లను ప్రపంచ అథ్లెటిక్ సమాఖ్య ఖరారు చేయనుంది.

ఈ నేపథ్యంలోనే భారత బృందం రెండింటో ఒక్కటోర్నీ రైట్స్ అయినా సాధించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని ఆదివారం జాతీయ అథ్లెటిక్ సమాఖ్య అధికార ప్రతినిధి అడిల్లె సుమరివిల్లా ధ్రువీకరించాడు.

వరల్డ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అడిల్లె బెంగళూరులో జూన్ 5 న జరిగిన నీరజ్ చోప్రా క్లాసిక్ తొలి సీజన్ ప్రారంభోత్సవానికి విచ్చేశాడు. ఈ సందర్భంగా ఆయన భారత్‌లో వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ నిర్వహణ సాధ్యాసాధ్యాలపై స్పందించాడు. 'వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నాం. అందుకే.. 2029, 2031 ఎడిషన్లకు బిడ్డింగ్ వేయాలనుకుంటున్నాం.

అయితే.. తదుపరి హోస్ట్ ఎంపిక ప్రక్రియ మొదలవ్వడానికి ఇంకా సమయం ఉంది. కాబట్టి మేము పక్కాగా హోస్టింగ్ రైట్స్ కోసం ప్రయత్నిస్తాం. హక్కులు దక్కించుకున్న దేశాల పేర్లను 2026 సెప్టెంబర్‌లో డబ్ల్యూఏఎఫ్ వెల్లడిస్తుంది. సో.. మాకు ఈ రెండిటిలో ఏదో ఒక టోర్నీ ఆతిథ్యానికి ఆమోదం లభించినా సంతోషమే. మరో విషయం.. మేము ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ 2028 రైట్స్ కోసం అవసరమైన అన్ని పత్రాలు సమర్పించాం' అని అడిల్లె వివరించాడు.

తన పేరుతో నిర్వహించిన 'ఎన్‌సీ క్లాసిక్' టోర్నీలో నీరజ్ చోప్రా ఛాంపియన్‌గా అవతరించాడు. ఫైనల్లో అతడు ఈటెను 86.18 మీటర్ల దూరం విసిరాడు. కెన్యా అథ్లెట్ జులియస్ యెగొ 84.51 మీటర్లతో రెండో స్థానంలో నిలవగా, రుమేశ్ పథిరగె (శ్రీలంక) 84.34 మీటర్ల దూరంతో మూడో స్థానం దక్కించుకున్నాడు.

## 13 నిమిషాల్లోనే 5 వేల మీటర్లు.. చరిత్ర సృష్టించిన కెన్యా అథ్లెట్



**కెన్యా:** ట్రాక్ మీద తన ఆధిపత్యాన్ని చాటిన కెన్యా అథ్లెట్ బియట్రిక్ చెబెట్ చరిత్ర సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలతో మెరిసిన ఆమె ఈసారి 5 వేల మీటర్ల పరుగును కేవలం 13 నిమిషాల్లోనే పూర్తి చేసి వరల్డ్ రికార్డు నెలకొల్పింది. అమెరికాలోని యుగెనేలో శనివారం జరిగిన ప్రొఫెంటెన్ క్లాసిక్‌లో చెబెట్ చిరుతలా దౌడు తీసింది. ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురి చేస్తూ గమ్యస్థానం వైపు దూసుకెళ్లిన ఆమె 13 నిమిషాల 58.06 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుంది. సంచలన వేగంతో పరుగు తీసిన చెబెట్ ఇథియోపియా రన్నర్ గుడాఫ్ సెగే పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేసింది. రెండేళ్ల క్రితం ఇదే వేదికపై గుడాఫ్ 14:00.21 టైమింగ్‌తో 5 వేల మీటర్ల పరుగును పూర్తి చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో చెబెట్ దేశానికి రెండు గోల్డ్ మెడల్స్ అందించింది. 5 వేల,10 వేల మీటర్ల పరుగులో పసిడి పతకంతో కెన్యా గర్వపడేలా చేసింది. గత నెలలో రోమ్‌లో 5 వేల మీటర్ల రన్‌లో పాల్గొన్న ఆమె 14:06.39 టైమింగ్‌తో రేసును ముగించింది. ఈసారి ప్రెఫొంటెన్ క్లాసిక్‌లో తన ప్రదర్శనను మెరుగుపర్చుకున్న చెబెట్ రికార్డులు బద్ధలు కొడుతూ విజేతగా నిలిచింది.

# సాక్షి 'పసిడి' పంచ్..







### రజతంతో మెరిసిన మీనాక్షి, పూజ

**అస్తానా:** యూత్ వరల్డ్ ఛాంపియన్ సాక్షి విశ్వ వేదికపై మరోసారి తన పంచ్ పవర్ చూపించింది. అస్తానా వేదికగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం కొల్లగొట్టింది. ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో యొస్లినే పెరెజ్(అమెరికా) మట్టికరిపించిన 24 ఏళ్ల సాక్షి దేశానికి తొలి పసిడి అందించింది. అయితే.. మరో ముగ్గురు బాక్సర్లు మాత్రం నిరాశపరిచారు. మీనాక్షి(48 కిలోలు), పూజా రాణి(80 కిలోలు), జుగ్నూ(85 కిలోలు)లు రజతంతో సరిపెట్టుకున్నారు.

బ్రెజిల్ వేదికగా జరిగిన మొదటి వరల్డ్ బాక్సింగ్ కప్ ఎడిషన్‌లో ఒకే ఒక పసిడి, రజతంతో తిరిగొచ్చింది భారత బృందం. కానీ, ఈసారి మాత్రం మన బాక్సర్లు అమితంగా రాణించి 11 పతకాలు ఖాయం చేశారు. 54 కిలోల విభాగంలో వరుసగా ప్రత్యర్థులను చిత్తు చేసిన సాక్షి పసిడి పోరులో యొస్లినే పెరెజ్‌పై అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడింది. పదునైన పంచ్‌లతో అమెరికా బాక్సర్‌ను ఓడించి పసిడి పతకంతో దేశం గర్వపడేలా చేసింది సాక్షి.

సాయంత్రం మరో నలుగురు బాక్సర్లు గోల్డ్ మెడల్ కోసం పోటీపడనున్నారు. పురుషుల విభాగంలో హితేశ్ గులియా(70 కిలోలు), అభినాష్ జమ్వల్(65 కిలోలు), మహిళల కేటగిరీలో జాస్మినే(57 కిలోలు), నుపుర్( 85 ప్లస్ కిలోలు) బంగారు పతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించేందుకు సిద్ధమయ్యారు.

## టాలీవుడ్‌లో ఎటు చూసినా ఈ ముద్దుగుమ్మే




టాకీస్: ఇండస్ట్రీలో ఒక్కోసారి ఒక్కో హీరోయిన్ టైమ్ నడుస్తుంటుంది.. ఆ సమయంలో దర్శకులు, హీరోల కళ్లకు ఆ బ్యూటీ తప్ప మరొకరు కనిపించరు. హిట్లు ఫ్లాపులతో పనిలేకుండా ప్రతీ సినిమాలో వాళ్లకే ఛాన్సిస్తుంటారు. ఉప్పెన తర్వాత కృతి శెట్టికి.. డిజే తర్వాత పూజా హెగ్డేకు.. ధమాకా తర్వాత శ్రీలీలకు ఆఫర్స్ ఇచ్చినట్లు..! వీళ్ళంతా ఒక టైమ్‌లో చాలా బిజీగా ఉన్న స్టార్స్.2022 వరకు పూజా హెగ్డే టైమ్ నడిచింది.. అదే ఏడాది చివరి నుంచి శ్రీలీల టైమ్ మొదలైంది. మధ్యలో కొన్నాళ్లు కృతిశెట్టి హవా కనిపించింది. ఇప్పుడిదే జోరు భాగ్యశ్రీ బోర్సే విషయంలో కనిపిస్తుంది. మిస్టర్ బచ్చన్ ఫ్లాపైనా.. అమ్మడు వరస సినిమాలతో వచ్చేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ కింగ్డమ్‌తో పాటు రామ్ ఆంధ్రా కింగ్ తాలూకలో నటిస్తున్నారు భాగ్యశ్రీ. మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయినా.. అందులో భాగ్యశ్రీ బోర్సే గ్లామర్ బ్లాక్‌బస్టర్ అయింది. కింగ్డమ్‌లో ముందు శ్రీలీల హీరోయిన్.. ఆమె తప్పుకుంటే ఆ ఛాన్స్ భాగ్యకు వచ్చింది.. అలాగే అఖిల్ లెనిన్ విషయంలోనూ సీన్ రిపీట్ అయింది. దాంతో పాటు దుల్కర్ సల్మాన్ కాంతాలో నటిస్తున్నారు భాగ్యశ్రీ బోర్సే. రాబోయే ఆర్నెళ్లలో ఈ భామ నుంచి 3 సినిమాలు రానున్నాయి. మొత్తానికి తెలుగులో భాగ్య టైమ్ నడుస్తుందిప్పుడు.



## 'ది 100' ట్రైలర్ లాంచ్ చేసిన పవన్ కళ్యాణ్



టాకీస్: ఆర్కే సాగర్ కథానాయకుడిగా, మిషా నారంగ్ కథానాయికగా రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ది 100'. ఈ చిత్రం జులై 11న విడుదల కానుంది. ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రమేశ్ కరుటూరి, వెంకీ పూశడపు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా టీజర్, పాటలు విశేషమైన స్పందనను రాబట్టాయి. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ విడుదల చేశారు. "జీవితంలో జరిగిపోయింది మనం మార్చలేం, కానీ జరగబోయేదాన్ని కచ్చితంగా ఆపొచ్చు.." అంటూ సాగే ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇందులో ఐపీఎస్ విక్రాంత్ పాత్రలో ఆర్కే సాగర్ కనిపించనున్నారు. ఆయుధం చేత పట్టకూడదని తనకి తానుగా ఒక నిర్ణయం తీసుకున్నాడు ఐపీఎస్ అధికారి విక్రాంత్. అప్పటి నుంచి ఆయన ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు? తన నిర్ణయాన్ని మార్చుకుని మళ్లీ ఆయుధం చేతపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఆ తర్వాత ఏం జరిగిందనే విషయాలు తెలియాలంటే 'ది 100' చూడాల్సిందే.

## వారణాసిలో హరిహర వీరమల్లు ఈవెంట్..



టాకీస్: పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు'. ఈ చిత్రం జులై 24న దేశవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి విశేషమైన స్పందన లభించగా, సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ యోధుడిగా కనిపించనున్నాడు. ఇక చిత్ర విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. అయితే ఇప్పటివరకు పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్లను భారీ స్థాయిలో నిర్వహించాలని మేకర్స్ సీరియస్‌గా ప్లాన్ చేస్తున్నారు.

జులై 17న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగనున్న ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరు కానున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమానికి యోగితో పాటు రాష్ట్ర మంత్రులు, భోజ్‌పురి సినీ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్తర భారతంలో సినిమాపై హైప్ క్రియేట్ చేయాలని యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని తర్వాత జూలై 19న తిరుపతిలో మరో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసే అవకాశం ఉంది. ఆయనతో పాటు మరికొంతమంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ ప్రీ-రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. హరిహర వీరమల్లు చిత్రానికి జాగర్లమూడి క్రిష్ దర్శకత్వం వహించగా, కథ నిర్మాణంలో జ్యోతి కృష్ణ కూడా భాగంగా ఉన్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. దయాకర్ రావు మరియు ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'హరి హర వీర మల్లు' చిత్రం సాంఘిక సందేశంతో పాటు చారిత్రక నేపథ్యాన్ని మిళితం చేస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## ఇంట్రెస్టింగ్‌గా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' టీజర్




టాకీస్: 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి ఇప్పుడు మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా మారింది. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు. దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహారిస్తుండగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వెండితెరకు పరిచయం చేస్తుండగా.. రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు.

## బాలీవుడ్ 'కిల్' సినిమాను రీమేక్ చేయబోతున్న ధ్రువ్ విక్రమ్

టాకీస్: తమిళ నటుడు విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారాడు. ఇప్పటికే అతడు నటిస్తున్న బైసన్ సినిమా షూటింగ్ ఒకవైపు జరుగుతుండగా.. మరోవైపు క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. గతేడాది బాలీవుడ్ నుంచి చిన్న సినిమాగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం కిల్. బాలీవుడ్ యువ నటులు లక్ష్య లాల్వానీ, తాన్య మనక్తిలా, రాఘవ్ జుయల్ ప్రధాన పాత్రల్లో నటించగా.. సీనియర్ నటుడు ఆశిష్ విద్యార్థి కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమాకు నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వం వహించగా.. ధర్మా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం జులై 5న విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా సినిమాలోని ఫైట్ సీన్స్‌కు అయితే ప్రేక్షకులు థ్రిల్ అయ్యారు.




అయితే ఈ సినిమాను ధ్రువ్ విక్రమ్ రీమేక్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఈ సినిమాను రమేష్ వర్మ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఏ స్టూడియోస్ లిమిటెడ్, హవిష్ ప్రొడక్షన్ బ్యానర్‌లపై ఈ సినిమా రాబోతున్నట్లు టాక్.

## రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' ఫస్ట్‌లుక్ విడుదల



టాకీస్: బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా తన అప్‌కమింగ్ సినిమా నుంచి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నేడు అతడి పుట్టినరోజు సందర్భంగా 'ధురంధర్' ఫస్ట్ లుక్ పేరిటా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు ప్రముఖ నటులు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, మరియు అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జ్యోతి దేశ్‌పాండే (జియో స్టూడియోస్), అలాగే లోకేష్ ధర్ మరియు ఆదిత్య ధర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.